# మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

Epaper:https:epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898



ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 172, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజిలు : 8 వెల రూ. 2 బుధవారం -23 - సెప్టెంబర్ - 2026

Published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana


## 'దబాయించడం, బుకాయించడమే కాదు... ఎదురుదాడికి దిగుతున్నారు.



- ఏపీలో ప్రజాస్వామ్యం ఉందా?: సజ్జల
- డీఎస్సీలో అక్రమాలు చేసి, ఆ తప్పుల నుంచి బయటపడేందుకే వెన్నుపోట్ల పార్టీ దాడుల్ని కొనసాగిస్తోందని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ఎస్సీ అక్రమాలపై కూటమి ప్రభుత్వ ఆటలు సాగవని. న్యాయ స్థానాల ద్వారా పోరాడుతామని ఆయన హెచ్చరించారు.

డీఎస్సీలో అక్రమాలు చేసి, ఆ తప్పుల నుంచి బయటపడేందుకే వెన్నుపోట్ల పార్టీ దాడుల్ని కొనసాగిస్తోందని మిగతా 2లో

## 'సర్' ప్రక్రియ పేరుతో వికృత చేష్టలకు పాల్పడుతున్నారు



- సర్ పేరుతో వికృత చేష్టలకు పాల్పడుతున్నారన్న నారాయణ
- అద్వానీ, జైశంకర్ వంటి ప్రముఖులకు కూడా నోటీసులు జారీ చేశారని విమర్శ
- వివాహానంతరం మహిళల ఇంటిపేర్లు మారడాన్ని కూడా పెద్ద సమస్యగా చూపుతున్నారని మండిపాటు

ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రక్షాళన (సర్) పేరుతో చేపడుతున్న వింత, వికృత చర్యలు ప్రజల ప్రాథమిక ఓటు హక్కును కాపాడేలా లేవని, విజ్ఞతలేని తీరుతో ఓటర్లను తీవ్రంగా అవమానించేలా ఉన్నాయని సీపీఐ సీనియర్ నేత నారాయణ మిగతా 2లో

- నారావారిపల్లి జన్మనిస్తే.. కుప్పం రాజకీయ జన్మనిచ్చింది : సీఎం చంద్రబాబు
- జూనియర్ డాక్టర్లకు ఏపీ సర్కార్ శుభవార్త.. స్టైఫండ్ పెంచుతూ ఉత్తర్వులు జారీ
- ఆయన జ్ఞాపకాలు మదిలో నిలిచి ఉంటాయి: శివప్రసాద్‌పై చంద్రబాబు
- మాజీ ఎంపీ నరమల్లి శివప్రసాద్ వర్ధంతి
- నివాళులర్పించిన సీఎం చంద్రబాబు
- శివప్రసాద్ తన చిన్ననాటి స్నేహితుడని పేర్కొన్న ముఖ్యమంత్రి
- మంత్రిగా, ఎంపీగా ప్రజాసేవతో పాటు సినిమా, నాటక రంగంలో ప్రత్యేకతను చాటుకున్నారన్న చంద్రబాబు

## నా పాలనలో ఏ డీఎస్సీలోనూ అవకతవకలు జరగలేదు

### ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి.. సాక్ష్యాధారాలతో నిరూపిస్తాం



కుప్పంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎస్సీ నిర్వహణపై ప్రతిపక్షాలు కావాలని అబద్ధపు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. డీఎస్సీకి అసలైన చిరునామా చంద్రబాబు, టీడీపీయేనని, 16 వేల మందికి పైగా మిగతా 2లో

- ఆర్థిక వనరుల సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి
- కీలక ప్రాజెక్టులకు నిధుల కోసం ప్రైవేటు పెట్టుబడులపై దృష్టిపెడతాం... పెట్టుబడిదారుల నష్టభయం తగ్గించేలా ప్రభుత్వ నిధులను వ్యూహాత్మకంగా వినియోగిస్తాం
- 30 వేల ఎకరాల్లో నెట్-జీరో మెగాసిటీగా భారత్ ఫ్యూచర్ సిటీ
- తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఇకపై కేవలం ప్రభుత్వ రుణాలపైనే ఆధారపడే పాత విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.
- మౌలిక వసతుల కల్పనకు నిధులు సమకూర్చుకొనే విధానంలో కచ్చితమైన మార్పు రావాలని ఆయన పేర్కొన్నారు.
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ఢిల్లీలో శనివారం జరిగిన 'వికసిత్ భారత్ దిశగా దేశ ప్రయాణానికి ఆర్థిక వనరుల సమీకరణ'సదస్సులో తెలంగాణ నుంచి భట్టి విక్రమార్కతోపాటు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## వికసిత్ భారత్‌లో తెలంగాణ కీలకం

### ఇక అప్పులపైనే ఆధారపడం



తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఇకపై కేవలం ప్రభుత్వ రుణాలపైనే ఆధారపడే పాత విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మౌలిక వసతుల కల్పనకు నిధులు సమకూర్చుకొనే విధానంలో కచ్చితమైన మార్పు రావాలని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ఢిల్లీలో శనివారం జరిగిన 'వికసిత్ భారత్ దిశగా దేశ ప్రయాణానికి మిగతా 2లో

## కర్బన ఉద్గారాలపై అభివృద్ధి చెందుతున్న దేశాలనే నిందించడం సరికాదు

- వాతావరణంలో కలుస్తున్న కర్బన ఉద్గారాలకు బాధ్యతను అభివృద్ధి చెందుతున్న దేశాలపైనే పెట్టడం సరికాదని ప్రధాని మోదీ అన్నారు.
- ఇందుకు కారణం అవుతున్న దేశాలను వదిలేసి ప్రతిసారీ భారత్ వంటి దేశాలనే నిందిస్తున్నారన్నారు.



వాతావరణంలో కలుస్తున్న కర్బన ఉద్గారాలకు బాధ్యతను అభివృద్ధి చెందుతున్న దేశాలపైనే పెట్టడం సరికాదని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు కారణం అవుతున్న దేశాలను వదిలేసి ప్రతిసారీ భారత్ వంటి దేశాలనే నిందిస్తున్నారన్నారు. మిగతా 2లో

## ఎండాకాలం బూచి చూపి రైతులకు నీళ్లివ్వరా?



- జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు తక్షణమే నీటిని విడుదల చేయాలన్న డీకే అరుణ
- జలాశయంలో ప్రస్తుతం సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని వెల్లడి
- రైతులు చేపట్టిన ఆందోళనలకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టీకరణ

పాలమూరు జిల్లాలోని జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు తక్షణమే సాగునీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయి నీటి కోసం రైతాంగం అల్లాడుతుంటే, రాబోయే ఎండాకాలాన్ని బూచిగా చూపి కాలువలకు నీటిని నిలిపివేయడం ఏమాత్రం సమంజసం కాదని మిగతా 2లో

## గురువులపై గొడ్డలి పార్టీ నాయకుల దాడులు క్షమించరాని నేరం



- మెగా డీఎస్సీలో ఎటువంటి అక్రమాలు జరగలేదు
- ఇదే మాట స్పష్టం చేసిన హైకోర్టు, విద్యాశాఖాధికారులు
- లిక్కర్ కేసుల నుంచి డైవర్షన్ కోసం దాడులు
- జగన్ కు దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రావాలి
- మెగా డీఎస్సీపైనా, గ్రూప్ 1 మూల్యాంకనంపైనా చర్చకు రెడీ
- జగన్ మాటలు నమ్మితే జైలుకే...
- రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- వైసీపీ క్యాడర్ కు మంత్రి సవిత హెచ్చరిక

'గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వరః అంటూ గురువులను దైవంగా కొలుచుకునే సమాజం మనది, అటువంటి దైవాలపై గొడ్డలి పార్టీ గూండాలు దాడి చేయడం దారుణం... ఒకవైపు లిక్కర్ స్కామ్, మరో వైపు గ్రూప్ 1 పోస్టుల మూల్యాంకనంలో అక్రమాలు బయటకు రావడంతో జగన్ బ్యాచ్ లో గగ్గోలు మొదలైంది... టీచర్ల ఆత్మగౌరం దెబ్బతీసేలా, వారిని కష్టాన్ని తక్కువ చేసి చూపేలా మెగా డీఎస్సీలో అక్రమాలు అంటూ విష ప్రచారం మిగతా 2లో

## "మున్సిపల్ ఎన్నికల్లో అంతకన్నా ఎక్కువ సీట్లు గెల్చుకోవాలి"

- గుంటూరులో వైఎస్సార్‌సీపీ బలంగా ఉందని రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి అన్నారు.
- గుంటూరులో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం జరిగింది.



గుంటూరులో వైఎస్సార్‌సీపీ బలంగా ఉందని రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి అన్నారు. గుంటూరులో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం జరిగింది. మిగతా 2లో

## దైవం వంటి గురువులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలుంటాయి

### టీచర్లపై దాడి నిందితులను వదిలిపెట్టం

- స్పోర్ట్స్ కోటా టీచర్లపై దాడికి దిగారంటూ లోకేశ్ ఆగ్రహం
- దేశానికి వన్నె తెచ్చిన క్రీడాకారులను జగన్ అవమానిస్తున్నారని ఆరోపణ
- రౌడీ షీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను టీచర్లపైకి ఉసిగొల్పారని విమర్శ
- ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల జోలికి రావొద్దని హితవు



విజయవాడలో స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లపై దాడికి వైసీపీ మూకలు దాడికి దిగాయంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీపై తీవ్ర ఆరోపణలు చేస్తూ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

## జూరాల ఆయకట్టు పంటలను కాపాడాలి



రైతుల పక్షాన పోరాడుతున్న నేతల అరెస్టు దుర్మార్గం కళ్లముందే పంటలు ఎండిపోయి అల్లాడుతున్న అన్నదాతల గోసను ప్రభుత్వం తీర్చాల్సిందిపోయి న్యాయమైన డిమాండ్‌తో నిరసనకు సిద్ధమైన బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రేవంత్ సర్కారు కుట్ర చేస్తోందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటనలో మండిపడ్డారు.

కళ్లముందే పంటలు ఎండిపోయి అల్లాడుతున్న అన్నదాతల గోసను ప్రభుత్వం తీర్చాల్సిందిపోయి

## పిఠాపురంలో రూ. 6 కోట్లతో 11 చెరువుల ఆధునీకరణ

### మైసమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పవన్ కల్యాణ్

- పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన
- ఫక్రుద్దీన్ పాలెంలో సుందరీకరించిన చెరువు ప్రారంభం
- గ్రామాల్లో చెరువులను ఆహ్లాద, ఆరోగ్య కేంద్రాలుగా మార్చే ప్రణాళిక
- రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల అభివృద్ధి



ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ సోమవారం సొంత నియోజకవర్గంలో పర్యటించారు. ఫక్రుద్దీన్ పాలెం గ్రామంలోని మైసమ్మ చెరువు గట్టుపై వెలసిన మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిగతా 2లో

# పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ని - ఘనంగా సన్మానించిన కాలాపూర్ రైతులు

### అసెంబ్లీలో రైతుల పక్షాన గళం విప్పిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి మండలం కాలాపూర్ గ్రామంలోని 160 ఎకరాల పట్టా భూములను టీ జి ఐ ఐ సి ద్వారా తీసుకోవద్దని అసెంబ్లీలో ప్రస్తావించి, రైతుల పక్షాన గళం వినిపించిన పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ని కాలాపూర్ సర్పంచ్ పులేందర్‌తో పాటు రైతులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని అతని నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# రంగాపూర్ గ్రామంలో ఘనంగా వినాయక నిమజ్జన



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్):: మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయంలో ప్రతిష్ఠించిన గణనాథుని లడ్డు వేలంపాటను నిర్వహించారు. వేలం పాటలో ఒక్క లక్ష అయిదు వేల రూపాయలకు లడ్డుని కైవసం చేసుకోవడం జరిగింది. మాజీ ఎంపీపీ అరవింద్ రావు చేతులమీదుగా లడ్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దైవచింతనతో మానసిక ప్రశాంతత పెంపొందుతుందని పేర్కొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# హానికర వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### పరిశ్రమల్లో వ్యర్థాల నిర్వహణ, పారవేత ప్రక్రియపై సమగ్ర పర్యవేక్షణ
### జీపీఎస్ ఆధారిత వ్యర్థాల రవాణా వ్యవస్థ తనిఖీ
### పచ్చదనం పెంపునకు విస్తృతంగా మొక్కలు నాటాలి
### - ఏపీఈఎంసీఎల్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి



కర్నూలు, సెప్టెంబర్ 22: (మహి న్యూస్): హానికర వ్యర్థాల నిర్వహణలో పర్యావరణ నిబంధనలు, నిర్దేశిత మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ పర్యావరణ నిర్వహణ సంస్థ (ఏపీఈఎంసీఎల్) చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు. కర్నూలులోని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ, జోనల్ కార్యాలయాలను ఆయన సందర్శించి హానికర వ్యర్థాల నిర్వహణ, పరిశ్రమల పర్యవేక్షణకు సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

#### హానికర వ్యర్థాల నిర్వహణపై తనిఖీ

అనంతరం నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని అసెన్షన్ మెర్కంటైల్ ప్రైవేట్ లిమిటెడ్ హానికర వ్యర్థాల ముందస్తు ప్రాసెసింగ్ యూనిట్‌ను చైర్మన్ పరిశీలించారు. యూనిట్‌లో ముందస్తుగా ప్రాసెస్ చేసిన హానికర వ్యర్థాలను నిబంధనలకు అనుగుణంగా సిమెంట్ పరిశ్రమలకు పంపిస్తున్నారా లేదా అనే అంశాన్ని పరిశీలించి, సంబంధిత రికార్డులను ధృవీకరించారు. వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన వివరాలను ఏపీఈఎంసీఎల్ పోర్టల్‌లో పరిశీలించడంతో పాటు, వ్యర్థాల రవాణా, కదలికను పర్యవేక్షించేందుకు వినియోగిస్తున్న జీపీఎస్ ఆధారిత ట్రాకింగ్ వ్యవస్థను తనిఖీ చేశారు.

#### రామ్కో సిమెంట్స్‌లో వ్యర్థాల పారవేత పరిశీలన

కొలిమిగుండ్ల మండలంలోని రామ్కో సిమెంట్స్ పరిశ్రమను కూడా చైర్మన్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న వ్యర్థాల నిర్వహణ, పారవేత ప్రక్రియను పరిశీలించారు. వ్యర్థాలను నిర్దేశిత నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించి పారవేయాలని పరిశ్రమ యాజమాన్యానికి సూచించారు. వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిశ్రమ ప్రాంగణంలో మొక్కను నాటిన చైర్మన్, పచ్చదనాన్ని మరింతగా పెంచేందుకు విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. హానికర వ్యర్థాల నిర్వహణలో పర్యావరణ నిబంధనలను పాటించడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టాలని చైర్మన్ అధికారులకు సూచించారు. పర్యటనలో ఏపీపీసీబీ, ఏపీఈఎంసీఎల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 25న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

### కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ఎం. శారదాబాయి

### ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు పూర్తి సహకారం అందించాలి



నంద్యాల, సెప్టెంబర్ 21: (మహి న్యూస్): నంద్యాల జిల్లాలో సెప్టెంబర్ 25న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పూర్తి సహకారం అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ఎం. శారదాబాయి కోరారు. నంద్యాలలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఎం. శారదాబాయి, డా. కాంతారావు నాయక్, జిల్లా బాలల ఆరోగ్య సేవల సిబ్బంది పాఠశాలల ప్రతినిధులకు కార్యక్రమ నిర్వహణపై అవగాహన కల్పించారు.

#### పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

పిల్లల ఆరోగ్యం, భద్రత విషయంలో పాఠశాలల యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ సూచించారు. పాఠశాలల్లో కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులు, యాజమాన్యాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

#### ముఖ్యమైన తేదీలు

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం: సెప్టెంబర్ 25, 2026
మిగిలిన పిల్లలకు ప్రత్యేక మాత్రల పంపిణీ రోజు: అక్టోబర్ 5, 2026

జిల్లాలోని పిల్లలందరినీ నులిపురుగుల నుంచి విముక్తి చేసి, వారి ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడేలా కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని అధికారులు పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, బాలల ఆరోగ్య సేవల సిబ్బంది, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# లక్నాపూర్ ప్రాజెక్టులో నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన

### -పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి
### భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా దగ్గరుండి వినాయక నిమజ్జనం జరిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించిన పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి
### ప్రాజెక్టులో నిమజ్జనం చేయడానికి వచ్చిన భక్తులతో కలిసి వినాయక నిమజ్జనం చేసిన పరిగిఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి
### లక్నాపూర్ ప్రాజెక్టులో సంబంధిత పోలీసు అధికారులు పార్టీ నాయకులతో కలిసి బోటింగ్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి మండలం లక్నాపూర్ ప్రాజెక్టు వద్ద వినాయక నిమజ్జనానికి చేస్తున్న ఏర్పాట్లను



పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. లక్మాపూర్ ప్రాజెక్టు చెరువు కట్ట పొడవున నడుస్తూ నీటిని అంచనా వేస్తూ ప్రాజెక్టు అందుకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులతో చర్చిస్తూ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ నిమజ్జనానికి ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులు దగ్గరుండి నిమజ్జనం జరిగే విధంగా చూడాలంటూ చెబుతూ ఏర్పాట్లను పరిశీలించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, పిఏసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయూబ్, మండల పార్టీ అధ్యక్షుడు జి వెంకట రాములు, పరిగి పట్టణ అధ్యక్షుడు గుండెల రామకృష్ణారెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్, పరిగి ఎస్ఐ మోహనకృష్ణ, వారి వారి సిబ్బందితో, ఏర్పాట్ల కార్యక్రమంలో పాల్గొన్నారు.

#### భద్రత విషయాలపై ఎమ్మెల్యే దృష్టికి పలు అంశాలను, నిమజ్జనం చేయవలసిన స్థలం గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి డి.ఎస్.పి , శ్రీనివాస్, ఎస్సై మోహనకృష్ణ

లక్లాపూర్ ప్రాజెక్టు దగ్గర వినాయక నిమజ్జనం ఏర్పాట్లను గురించి పరిశీలించుటకు స్థానిక ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి వెంబడి పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఎస్ఐ మోహనకృష్ణ పారి సిబ్బందితో వచ్చి ఏర్పాట్లను పరిశీలించారు. సందర్భంగా నిమజ్జనం అందుకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు శాంతిభద్రతలు ప్రశాంతంగా ఎక్కడ నిమజ్జనం చేయాలి ఎలా నిమజ్జనం చేయాలి ఎలా చేస్తే బాగుంటుంది అనే విషయాలని ఎమ్మెల్యేతో చర్చించారు. గత



సంవత్సరం వినాయక నిమజ్జనం విషయాలను కూడా చర్చిస్తూ ఈ సంవత్సరం వినాయక నిమజ్జనం శాంతియుత వాతావరణం లో జరిగే విధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తూ సహకరిస్తామని పేర్కొన్నారు. అడుగడుగునా భక్తులకు నిమజ్జనం సమయంలో ఎటువంటి ఇబ్బందులు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

#### నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించడానికి వచ్చిన ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి భక్తులు తీసుకువచ్చిన వినాయకుని నిమజ్జనం చేశారు

లక్నాపురం ప్రాజెక్టు దగ్గర వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించడానికి ప్రాజెక్టు దగ్గరికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి , డిఎస్పి శ్రీనివాస్, స్థానిక నాయకులతో కలిసి లక్నాపూర్ ప్రాజెక్టులో వినాయకుని నిమజ్జనం చేస్తున్న భక్తుల దగ్గరికి వెళ్లి భక్తులతో కాసేపు మాట్లాడి దగ్గరుండి పరిగి పిఏసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులుతో భక్తులు తీసుకొచ్చిన వినాయకుడికి ప్రత్యేక పూజలు చేయించి వారి కుటుంబ సభ్యులకు అదేవిధంగా పరిగి నియోజకవర్గ ప్రజలకు అందరికీ సుఖసంతోషాలతో ఆర్థికంగా అన్ని రంగాలలో ముందుకు ఉండాలని అందుకు భగవంతుడు సహకరించాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు చేసి వినాయకుని భక్తులతో దగ్గరుండి నిమజ్జనం చేయించారు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి.

#### నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించడానికి వచ్చిన ఎమ్మెల్యే బోటింగ్ లో సంబంధిత అధికారులు స్థానిక నాయకులు లతో కలిసి ఎక్కారు

పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి సంబంధిత అధికారులు స్థానిక చైర్మన్లు నాయకులతో కలిసి లక్నాపూర్ ప్రాజెక్ట్ లో బోటులోకి ఎక్కి లక్నాపూర్ ప్రాజెక్టులో ఒక రౌండ్ ప్రయాణం సాగించారు.



ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి బోటు లో ఎక్కుతున్న సమయంలో సిబ్బంది అప్రమత్తతో ఎక్కించి దగ్గరుండి బోటు ప్రయాణం అయ్యేంతవరకు సంబంధిత అధికారులు స్థానిక నాయకులు దాదాపు అరగంట సేపు బోటు ప్రయాణం చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో బోటు ప్రయాణం చేయడం అధికారులు స్థానిక నాయకులు కాసేపు ఒకరితో ఒకరు ముచ్చటించారు. వినాయక నిమజ్జనం గత సంవత్సరం జరిగిన విషయాన్ని నెమరు వేసుకున్నారు ఈ కార్యక్రమంలో మన్నెగూడ సర్పంచ్ అజీమ్ పటేల్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అనం అంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి లక్మాపూర్ సర్పంచ్ సందీప్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ మల్లేష్, కాంట్రాక్టర్ హైమద్ తదితర నాయకులు పాల్గొన్నారు

# జిల్లా ఖజానాకు ఆదాయం పెంపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి

### జీఎస్టీ వసూళ్లపై ప్రత్యేక దృష్టి..
### బకాయిల వసూళ్లకు కార్యాచరణ ప్రణాళిక



మదనపల్లి, మహి న్యూస్, సెప్టెంబరు 22 : జిల్లాలో ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించేందుకు అన్ని ఆదాయార్జన శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్లలో పారదర్శకత, సమర్థత పెంచడంతో పాటు బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మంగళవారం మదనపల్లి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్, రవాణా, గనులు, అటవీ, పంచాయతీరాజ్, మున్సిపల్, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ తదితర ఆదాయార్జన శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో శాఖల వారీగా ఆదాయ వసూళ్లు ,, లక్ష్యాలు, పురోగతి, బకాయిలు, భవిష్యత్ కార్యాచరణపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఖజానాకు వచ్చే ప్రతి రూపాయి ఆదాయాన్ని క్రమబద్ధంగా సమీకరించేలా శాఖలు పనిచేయాలని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఆదాయ వృద్ధి సాధించేలా ప్రతి శాఖ స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదేశించారు.

#### జీఎస్టీ వసూళ్లపై ప్రత్యేక దృష్టి

కమర్షియల్ టాక్స్ శాఖపై సమీక్షిస్తూ, జిల్లాలో జీఎస్టీ వసూళ్లను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం 2026--27 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు ?278.15 కోట్ల జీఎస్టీ లక్ష్యం ఉందన్నారు. ప్రత్యేక సర్కిల్‌ను మినహాయించి నికర ఎస్‌జీఎస్టీ వసూళ్లలో మెరుగైన వృద్ధి నమోదవుతున్నట్లు తెలిపారు. మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో జరిగే పనులకు సంబంధించి బిల్లులు ప్రాసెస్ చేసే సమయంలో కాంట్రాక్టర్ల జీఎస్టీ రిజిస్ట్రేషన్ యాక్టివ్‌గా ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. జీఎస్టీ నిబంధనలపై మండల అభివృద్ధి అధికారులు, గ్రామపంచాయతీలకు అవగాహన కల్పించి, అర్హులైన సంస్థలు రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ శాఖ నుంచి అందిన ట్రేడ్ లైసెన్స్ వివరాలను కమర్షియల్ టాక్స్ శాఖతో సమన్వయం చేసుకుని, ఇంకా జీఎస్టీ పరిధిలోకి రాని వాణిజ్య సంస్థలను గుర్తించాలని తెలిపారు. గతంలో చేపట్టిన చర్యల ఫలితంగా జిల్లాలో జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో 19.06 శాతం వృద్ధి నమోదైనట్లు అధికారుల నివేదికలో పేర్కొన్నారు.

#### జీఎస్టీ, పన్ను బకాయిల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ

జిల్లాలో మొత్తం జీఎస్టీ బకాయిలు ?263 కోట్లు ఉండగా, అందులో వసూలు చేయదగిన బకాయిలు ?96 కోట్లుగా ఉన్నాయని అధికారులు వివరించారు. ఈ బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకర్ల కమిటీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి, నిబంధనల మేరకు బ్యాంకు అటాచ్‌మెంట్ చర్యలను చేపట్టాలని సూచించారు.

అక్రమ మద్యం రవాణాపై కట్టుదిట్టమైన నిఘా

ఎక్సైజ్ శాఖపై సమీక్షిస్తూ, మద్యం దుకాణాలు, బార్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి జిల్లాలోకి అక్రమంగా మద్యం రవాణా కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను మరింత బలోపేతం చేయాలని, అక్రమ రవాణా, అక్రమ విక్రయాలపై నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

#### గనుల ఆదాయంపై ప్రత్యేక దృష్టి

గనుల శాఖలో ఆదాయ వసూళ్లను సమీక్షించిన కలెక్టర్, ఖనిజ వనరుల వినియోగం, క్వారీ లీజులు, రవాణా తదితర అంశాలను క్రమబద్ధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు గనుల శాఖ నిర్దేశించిన లక్ష్యం ?27 కోట్లుగా ఉండగా, సెప్టెంబరు 21 నాటికి ?33.62 కోట్ల ఆదాయం సాధించినట్లు అధికారులు వివరించారు.

#### రవాణా శాఖలో బకాయిల వసూళ్లకు చర్యలు

రవాణా శాఖలో 2026 ఆగస్టు వరకు ?48.78 కోట్ల ఆదాయం సాధించినట్లు అధికారులు తెలిపారు. గత ఏడాదితో పోల్చితే 9.87 శాతం వృద్ధి నమోదైనట్లు వివరించారు. పన్నులు, లైఫ్ టాక్స్, డిటెక్షన్ తదితర విభాగాల్లో వసూళ్లను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. పన్నులు చెల్లించని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ బకాయిలను నిబంధనల మేరకు వసూలు చేయాలని ఆదేశించారు.

#### పంచాయతీరాజ్, మున్సిపల్ ఆదాయాలపై ప్రత్యేక పర్యవేక్షణ

గ్రామపంచాయతీల పరిధిలో ఇంటి పన్ను, ట్రేడ్ లైసెన్స్, మార్కెట్ ఆదాయం, బస్‌స్టాండ్ తదితర ఆదాయ వనరులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో పన్ను బకాయిలను గుర్తించి వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీల పరిధిలో అన్‌అసెస్డ్, అండర్‌అసెస్డ్ ఆస్తులను గుర్తించి పన్ను పరిధిని విస్తరించాలని, ప్రస్తుత డిమాండ్‌తో పాటు బకాయిల వసూళ్లను కూడా సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.

#### ప్రొఫెషన్ ట్యాక్స్ పరిధిని విస్తరించాలి

ప్రొఫెషన్ ట్యాక్స్ పరిధిలోకి రాని వృత్తులు, సంస్థలను గుర్తించి రిజిస్ట్రేషన్ చేయించాలని కలెక్టర్ సూచించారు. విద్యాశాఖ, మున్సిపాలిటీలు, వృత్తి సంఘాల నుంచి అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఉపయోగించి కొత్త రిజిస్ట్రేషన్లను గుర్తించాలని, అన్ని ప్రభుత్వ శాఖలు, పీఎస్‌యూలు, డీడీవోలు నిబంధనల ప్రకారం ప్రొఫెషన్ ట్యాక్స్ నమోదు, చెల్లింపులు సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు.

#### 'రెవెన్యూ వింగ్'తో నిరంతర పర్యవేక్షణ

కెఆర్ఆర్‌సీ డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక 'రెవెన్యూ వింగ్' ఆదాయ వసూళ్లను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. శాఖల వారీగా రోజువారీ పురోగతిని సమీక్షిస్తూ, ప్రతి వారం బిల్లులు, వసూళ్లు, బకాయిల వివరాలను సేకరించాలని ఆదేశించారు. కమర్షియల్ టాక్స్ శాఖతో పాటు మైన్స్, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్, రవాణా, అటవీ, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి, ఒక శాఖకు సంబంధించిన సమాచారాన్ని మరో శాఖతో పంచుకోవడం ద్వారా పన్నుల పరిధి, వసూళ్లను మెరుగుపరచాలని సూచించారు. ఆదాయ వసూళ్లలో నాణ్యత, పారదర్శకత, సమర్థతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం ఎలాంటి లోటు లేకుండా సమకూరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర

### కొండారెడ్డి బురుజు నుంచి శోభాయాత్రను పర్యవేక్షించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్
### డ్రోన్ కెమెరాలతో నిరంతర నిఘా.. ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి

కర్నూలు, సెప్టెంబర్ 22: (మహి న్యూస్): కర్నూలు నగరంలో మంగళవారం గణేష్ నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేలా పోలీసులు చేపట్టిన భద్రతా ఏర్పాట్లను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. కొండారెడ్డి బురుజు సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన ఎస్పీ.. పాత బస్టాండ్, గడియారం ఆసుపత్రి మీదుగా సాగే ఊరేగింపు మార్గాన్ని పరిశీలించారు. అనంతరం కొండారెడ్డి బురుజుపైకి వెళ్లి, అత్యాధునిక డ్రోన్ కెమెరాల ద్వారా శోభాయాత్ర, ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, భక్తుల రద్దీని స్వయంగా పర్యవేక్షించారు. భద్రతా చర్యలను సమీక్షించారు.

#### అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలి

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకం కలగకుండా, నిమజ్జన కార్యక్రమం సజావుగా పూర్తయ్యేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. శోభాయాత్ర మార్గంలో భక్తుల రద్దీ, ట్రాఫిక్ పరిస్థితులను డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ భద్రతను పటిష్టంగా కొనసాగిస్తున్నారు. ఈ పర్యవేక్షణలో నంద్యాల అదనపు ఎస్పీ సుస్మిత, కర్నూలు డీఎస్పీ రాఘవేంద్ర, డోన్ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు మధుసూదన్ రావు, కేశవరెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



RNI : APTEL/25/A0108
మహి న్యూస్
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక



## మున్సిపాలిటీలలో అభివృద్ధి పనుల జాతర



గుంటూరు, సెప్టెంబర్ 22: (మహి న్యూస్): రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 123 మున్సిపాలిటీల్లో ప్రపంచస్థాయి మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం రూ.11,360 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన గుంటూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుంచి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్ గుంటూరు నగరాభివృద్ధికి రూ.205 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం సీసీ రోడ్లకు రూ.92 కోట్లు, బీటీ రోడ్లకు రూ.57 కోట్లు, రోడ్ల డివైడర్లకు రూ.8 కోట్లు, విద్యుత్ దీపాలకు రూ.19 కోట్లు, పార్కుల అభివృద్ధికి రూ.29 కోట్లు కేటాయింపు



## బస్సు డ్రైవర్లు అప్రమత్తంగా వాహనాలు నడపాలి

### విద్యార్థుల భద్రత డ్రైవర్ల ప్రధాన బాధ్యత

### 300 మంది డ్రైవర్లకు ఉచిత కంటి, ఆరోగ్య పరీక్షలు

### రహదారి భద్రత, ప్రథమ చికిత్సపై అవగాహన



నరసరావుపేట, సెప్టెంబర్ 22: (మహి న్యూస్): పాఠశాల, కళాశాల బస్సుల డ్రైవర్లు ఎల్లవేళలా అప్రమత్తంగా వాహనాలను నడపాలని పల్నాడు జిల్లా రవాణా శాఖ అధికారి జి.సంజీవ్ కుమార్ సూచించారు. విద్యార్థుల క్షేమం, భద్రతకు డ్రైవర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కళాశాల సమావేశ మందిరంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల బస్సు డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మాక్స్ విజన్ సంస్థకు చెందిన డాక్టర్ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 300 మంది డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.

### రద్దీ సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు



రద్దీ ప్రాంతాల్లో వాహనాలను నడిపేటప్పుడు పాటించాల్సిన నిబంధనలు, వాహనాల నిలుపుదల, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రాఫిక్ సీఐ లోకనాథం అవగాహన కల్పించారు. రహదారి భద్రత నిపుణులు హనీఫ్, జమలయ్య డ్రైవర్లకు పలు సూచనలు అందించారు. రవాణా శాఖ మోటార్ వాహన తనిఖీ అధికారులు ఎన్.శివనాగేశ్వరరావు, కె.కమలాకరన్, గోపాల్, వంశీకృష్ణ, పవన్ కుమార్ తదితరులు రహదారి భద్రత నిబంధనలు, సురక్షిత డ్రైవింగ్‌పై వివరించారు.

### అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేలా శిక్షణ



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాధవీలత, జిల్లా ప్రజా రవాణా అధికారి అజిత్ కుమారి పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. రక్తదానం చేసిన వారికి ధ్రువపత్రాలు అందజేశారు. డాక్టర్ కే.జగదీష్ (హృదయ వైద్య నిపుణుడు), డాక్టర్ రాంప్రసాద్ రెడ్డి తదితరులు ఆరోగ్య పరిరక్షణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పల్నాడు జిల్లా రహదారి భద్రత కమిటీ సభ్యురాలు ఆర్కే దుర్గ పద్మజ ఆధ్వర్యంలో డ్రైవర్లకు హృదయ స్పందన ఆగిపోయిన సమయంలో అందించే అత్యవసర ప్రథమ చికిత్స (సీపీఆర్)పై శిక్షణ ఇచ్చారు. రహదారి ప్రమాదాల్లో గాయపడిన వారికి అత్యవసర సమయంలో ప్రాణరక్షణ చర్యలు అందించేందుకు డ్రైవర్లు సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. పాఠశాల, కళాశాల బస్సు డ్రైవర్ల కోసం నిర్వహించిన ఉచిత కంటి, ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని, వాహనాలు నడిపే సమయంలో పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని అధికారులు సూచించారు.

## 22ఏ భూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

### అక్టోబర్‌లో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి పటిష్ట ప్రణాళిక

### రీ-సర్వే పనులను లక్ష్యాల మేరకు పూర్తి చేయాలి

### ప్రజా ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నాణ్యమైన పరిష్కారం



కాకినాడ, సెప్టెంబర్ 22: (మహి న్యూస్): పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యలు, భూముల పునఃసర్వే, రెవెన్యూ సమస్యలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలపై రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి జిల్లా కలెక్టర్లతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో సమావేశం ద్వారా నిర్వహించిన సమీక్షలో జిల్లాల వారీగా భూ సమస్యల పరిష్కారం, పునఃసర్వే పనుల పురోగతి, ప్రజా ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.

### అక్టోబర్‌లో పాస్ పుస్తకాల పంపిణీ



అక్టోబర్ నెలలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలని జి.జయలక్ష్మి కలెక్టర్లను ఆదేశించారు. 22ఏ కింద భూ సమస్యలపై అందిన దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. భూముల పునఃసర్వే పనులను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని, రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

### ఫిర్యాదుదారులను నేరుగా కలిసి సమస్యలు తెలుసుకోవాలి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలపై కేవలం కార్యాలయ స్థాయిలోనే కాకుండా క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారులను కలిసి సమస్యను తెలుసుకోవాలని సూచించారు. వాస్తవ పరిస్థితులను పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

### పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల మాట్లాడుతూ జిల్లాలో 22ఏ భూ సమస్యలకు సంబంధించి అందిన పలు దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా లేని దరఖాస్తులను కారణాలను తెలియజేస్తూ తిరస్కరించామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలపై క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారులను కలిసి సమస్యను తెలుసుకుని నాణ్యమైన పరిష్కారం అందించేలా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

## పొన్నూరులో ఎంఎస్ఎంఈ పార్కుకు స్థల పరిశీలన

### ఎమ్మెల్యే ధూళిపాళ నరేంద్ర కుమార్‌తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ



గుంటూరు, సెప్టెంబర్ 22: (మహి న్యూస్): పొన్నూరు నియోజకవర్గంలో సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమల పార్కు (ఎంఎస్ఎంఈ పార్కు) ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ నరేంద్ర కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ పార్కు ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు స్థల ఎంపిక ప్రక్రియను చేపట్టారు. పార్కు ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు, స్థల అనుకూలత తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెనాలి రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీరమణి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి.నాగసాయి కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావు, తహసీల్దార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## గుంటూరు జిల్లాలో రూ.527 కోట్లతో పట్టణాభివృద్ధి పనులకు శంకుస్థాపన

### నాలుగు పట్టణాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి భారీగా నిధులు

### ప్రతి రూపాయితో ప్రజలకు ప్రయోజనం చేకూరేలా నాణ్యతతో పనులు చేపట్టాలి



గుంటూరు, సెప్టెంబర్ 22: (మహి న్యూస్): గుంటూరు జిల్లాలోని నాలుగు పట్టణాల్లో రూ.527 కోట్లతో చేపట్టనున్న వివిధ పట్టణాభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 123 పట్టణ స్థానిక సంస్థల్లో రూ.11,360 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో భాగంగా గుంటూరు జిల్లాలో ఈ కార్యక్రమం జరిగింది. గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుంచి జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, హజ్ కమిటీ ఛైర్మన్ షేక్ హసన్ భాష, నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



### నాలుగు పట్టణాలకు రూ.527 కోట్లు

జిల్లాలో గుంటూరు నగరపాలక సంస్థకు రూ.205 కోట్లు, మంగళగిరి--తాడేపల్లి నగరపాలక సంస్థకు రూ.250 కోట్లు, తెనాలి మున్సిపాలిటీకి రూ.44 కోట్లు, పొన్నూరు మున్సిపాలిటీకి రూ.28 కోట్లతో మొత్తం రూ.527 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ తెలిపారు. రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకుని హైబ్రిడ్ యాన్యుటీ విధానం ద్వారా భారీ స్థాయిలో ప్రాజెక్టులు చేపట్టడం దేశంలోనే తొలిసారి జరుగుతోందని తెలిపారు. అమరావతి రాజధానితో పాటు గుంటూరు, మంగళగిరి--తాడేపల్లి, తెనాలి, పొన్నూరు పట్టణాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో గుంటూరు జిల్లా భవిష్యత్తులో మరింత వేగంగా పట్టణ జిల్లాగా రూపుదిద్దుకోనుందని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేస్తూ అధికారులు సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు.



### కేబుల్ వైర్లకు అండర్‌గ్రౌండ్ డక్ట్స్

గుంటూరు నగరంలో రహదారులపై అస్తవ్యస్తంగా ఉన్న కేబుల్ వైర్లకు పరిష్కారంగా భూగర్భ మార్గాల్లో డక్ట్స్ ఏర్పాటు చేసే విధానాన్ని పరిశీలించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేసిన సూచన మేరకు ఒక మోడల్ రోడ్డును ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే భూగర్భ ఘన వ్యర్థాల నిల్వ వ్యవస్థపై ఇతర నగరాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి, అందుబాటులో ఉన్న ఉత్తమ నమూనాను గుర్తించిన అనంతరం గుంటూరులో ప్రయోగాత్మకంగా అమలు చేసే అవకాశాలను పరిశీలిస్తామని చెప్పారు.

### ప్రతి రూపాయితో ప్రజలకు ప్రయోజనం

ప్రస్తుతం అందుతున్న భారీ స్థాయి నిధులు తరచుగా లభించే అవకాశం కాదని కలెక్టర్ పేర్కొన్నారు. కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ ఖర్చు చేసే ప్రతి రూపాయికి ప్రజలకు స్పష్టమైన ప్రయోజనం కనిపించేలా నాణ్యతతో పనులు చేపట్టాలని అధికారులు, ఇంజనీర్లకు సూచించారు. గుంటూరు జిల్లాకు రూ.527 కోట్ల నిధులు కేటాయించి పట్టణాభివృద్ధికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు పట్టణాల ప్రజలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.

### పట్టణాల అభివృద్ధితో ముఖచిత్రంలో మార్పు

హైబ్రిడ్ యాన్యుటీ విధానం ద్వారా గుంటూరు నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే అవకాశం ఉందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, కేబుల్ వ్యవస్థ, పార్కులు, నీటి వసతులు తదితర మౌలిక సదుపాయాలను ఒకే సమగ్ర ప్రాజెక్టులో అభివృద్ధి చేయవచ్చన్నారు. ఇప్పటివరకు వివిధ శాఖలు వేర్వేరుగా పనులు చేపట్టడం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను ఈ విధానం అధిగమించేందుకు దోహదపడుతుందని తెలిపారు. గుంటూరు నగరంలో ఒక వార్డును 'స్మార్ట్ వార్డు'గా ప్రయోగాత్మకంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్‌ను కోరారు. కేబుల్ వైర్ల సమస్యకు భూగర్భ కేబులింగ్ విధానాన్ని, భూగర్భ చెత్త నిర్వహణ వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేయాలని అధికారులను కోరారు.

### హైబ్రిడ్ యాన్యుటీ విధానంతో సమగ్ర అభివృద్ధి

గుంటూరు నగరంలో మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు హైబ్రిడ్ యాన్యుటీ విధానం ద్వారా అవకాశం లభించిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్ అన్నారు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, పార్కులు, విద్యుత్ దీపాలు, సుందరీకరణ తదితర మౌలిక వసతులను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్నారు. గుంటూరు నగరపాలక సంస్థకు లభించిన రూ.205 కోట్లను నగరంలోని మారుమూల ప్రాంతాలకు కూడా మౌలిక వసతులు అందేలా వినియోగించాలని కోరారు. ఇప్పటికే వివిధ పథకాల ద్వారా గుంటూరు నగరంలో సుమారు రూ.1,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. హైబ్రిడ్ యాన్యుటీ విధానం ద్వారా లభించే నిధులను కూడా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగేలా సద్వినియోగం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ వందన, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## నరసరావుపేట పట్టణాభివృద్ధికి రూ.127.11 కోట్లు

### ఆరు నెలల్లో రూ.37 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి

### రోడ్లు, డివైడర్లు, పార్కులు, వీధి దీపాలు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థకు ప్రాధాన్యం




నరసరావుపేట, సెప్టెంబర్ 22: (మహి న్యూస్): నరసరావుపేట పట్టణ సమగ్ర అభివృద్ధికి రూ.127.11 కోట్లను కేటాయించి వివిధ మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 123 మున్సిపాలిటీల్లో రూ.11,360 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన కార్యక్రమాన్ని



నరసరావుపేటలోని భువన చంద్ర టౌన్ హాల్ నుంచి కలెక్టర్ కృతిక శుక్ల, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు వీక్షించారు.

### ఆరు నెలల్లో రూ.37 కోట్ల పనులు

నరసరావుపేట పురపాలక సంఘంలోని వివిధ వార్డుల్లో హైబ్రిడ్ యాన్యుటీ విధానం ద్వారా సుమారు రూ.37 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రానున్న ఆరు నెలల్లో ఈ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో 14.72 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 0.24 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 13.88 కిలోమీటర్ల సెంట్రల్ డివైడర్ల నిర్మాణంతో పాటు వీధి దీపాలు, పార్కులు, మున్సిపల్ కార్యాలయ భవనం తదితర పనులు చేపట్టనున్నట్లు వివరించారు.



### ఇప్పటికే రూ.45.11 కోట్లతో పనులు

కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0, స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతో రూ.45.11 కోట్ల విలువైన రోడ్లు, డ్రైనేజీ తదితర పనులు ఇప్పటికే కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. హైబ్రిడ్ యాన్యుటీ, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి నిధుల పథకం-3, 4 కింద రానున్న రెండేళ్లలో మరో రూ.83 కోట్లతో రోడ్లు, డివైడర్లు, పార్కులు, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, డ్రైనేజీ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మొత్తంగా నరసరావుపేట పట్టణ అభివృద్ధికి రూ.127.11 కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి నిర్దేశించిన అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందేలా పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేసేందుకు నిరంతరం పర్యవేక్షిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

### మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణ అభివృద్ధికి హైబ్రిడ్ యాన్యుటీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ దీపాలు, సెంట్రల్ డివైడర్ల అభివృద్ధికి పెద్దఎత్తున పనులు చేపడుతున్నట్లు చెప్పారు. రానున్న రెండేళ్లలో



రూ.127.11 కోట్లను వివిధ అభివృద్ధి పనులకు వినియోగించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే రూ.45.11 కోట్లతో పనులు చేపట్టగా, తాజాగా రూ.37 కోట్ల పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారని పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవసరమైన మౌలిక వసతులను వేగంగా కల్పించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన, మాజీ మున్సిపల్ కమిషనర్ సుబ్బారాయ గుప్తా, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు అల్లూరి సుబ్బారావు, మున్సిపల్ ఇంజనీర్ షేక్ మహమ్మద్ రఫీ, పుర ప్రముఖులు కల్వాయి విజయ్ కుమార్, గట్టుపల్లి సత్యనారాయణ, బండారుపల్లి విశ్వేశ్వరరావు, ప్రజలు పాల్గొన్నారు.

## పారిశ్రామికాభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పించాలి

### పరిశ్రమలకు అనుమతులు సకాలంలో అందించాలి

### సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల బలోపేతానికి చర్యలు

### ప్రభుత్వ పథకాల అమలును వేగవంతం చేయాలి




నరసరావుపేట, సెప్టెంబర్ 22: (మహి న్యూస్): పల్నాడు జిల్లాలో పారిశ్రామిక పెట్టుబడులను ప్రోత్సహించి, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేయాలని జిల్లా పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో నిర్ణయించారు. జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ అధ్యక్షురాలు డా. కృతికా శుక్లా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లా పరిశ్రమల అధికారి ఎస్.వి. సురేష్ సమావేశ సమన్వయకర్తగా వ్యవహరించారు.

పరిశ్రమలకు అనుమతులపై సమీక్ష

గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిపై చర్యల నివేదికను సమీక్షించారు. ఒకే దరఖాస్తు విధానం కింద వివిధ శాఖల నుంచి పారిశ్రామిక సంస్థలకు మంజూరవుతున్న అనుమతుల పురోగతిని పరిశీలించారు. పారిశ్రామికవేత్తలకు అవసరమైన అనుమతులను నిర్ణీత విధానం, గడువులోగా అందించేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. జిల్లాలో వివిధ దశల్లో కొనసాగుతున్న పరిశ్రమలు, పారిశ్రామిక ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. యూనిట్ల స్థాపన, నిర్మాణం, యంత్రాల ఏర్పాటు, ఉత్పత్తి ప్రారంభం తదితర దశల్లో ఉన్న ప్రాజెక్టుల పరిస్థితిని పరిశీలించారు.

ప్రభుత్వ పథకాల అమలుపై దృష్టి

క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం కింద జిల్లాలో చేపడుతున్న క్లస్టర్ల పురోగతిని సమీక్షించారు. దరఖాస్తులు, పరిశీలన, ధ్రువీకరణ, సాధ్యాసాధ్యత తదితర అంశాలపై చర్చించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి పరిశీలన, బ్యాంకుల ద్వారా రుణాల మంజూరు, పథకం అమలుపై సమీక్ష నిర్వహించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద సంప్రదాయ వృత్తిదారులకు అందుతున్న ప్రయోజనాలు, నమోదు ప్రక్రియ, తదుపరి దశల అమలుపై చర్చించారు.

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో పారిశ్రామిక, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగానికి నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన పురోగతి, యూనిట్ల స్థాపన, నమోదుపై సమీక్షించారు. ఆర్థిక అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో జరుగుతున్న పారిశ్రామిక, వ్యాపార సంస్థల నమోదును వేగవంతం చేయాలని సూచించారు. అలాగే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పనితీరు అభివృద్ధి కార్యక్రమం కింద నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు, శిక్షణలు, వ్యాపార సంస్థల నమోదు తదితర అంశాలను సమీక్షించారు.

పారిశ్రామిక పార్కుల సందర్శన

"ఒక రోజు -- ఒక పారిశ్రామిక పార్కు/క్లస్టర్ -- ఒక పరిశ్రమ" కార్యక్రమం పురోగతిని కూడా సమీక్షించారు. పారిశ్రామిక పార్కులు, క్లస్టర్లు, పరిశ్రమలను సందర్శించి వాటి సమస్యలు, మౌలిక వసతుల అవసరాలను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే విధానంపై చర్చించారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి అనుకూలవాతావరణం కల్పించడం, పెట్టుబడులను ప్రోత్సహించడం, పరిశ్రమలకు అవసరమైన ప్రభుత్వ అనుమతులు, సేవలను సకాలంలో అందించడం, వివిధ ప్రభుత్వ పథకాల అమలును వేగవంతం చేయడంపై సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించారు.

# నిత్యావసర సరుకులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### రాష్ట్ర సగటు ధరల కంటే ఎక్కువకు విక్రయిస్తే చర్యలు

### జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీ బృందాలతో తనిఖీలు

### రైతు బజార్లలో కిలో రూ.50కే బియ్యం.. కుటుంబానికి 25 కిలోల వరకు అవకాశం




కర్నూలు, సెప్టెంబర్ 22: (మహి న్యూస్): నిత్యావసర సరుకులను రాష్ట్ర సగటు ధరలకు మించి విక్రయించకుండా కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. ప్రజలపై అదనపు ధరల భారం పడకుండా నిర్ణయించిన ధరలకే నాణ్యమైన సరుకులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి ధరల నియంత్రణ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యం కిలో రూ.56, ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటర్ రూ.178, కందిపప్పు కిలో రూ.120గా నిర్ణయించిన ధరలను అమలు చేయాలని ఆదేశించారు. నిర్ణయించిన ధరలకు మించి విక్రయాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



## జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీ బృందాలు

మిల్లర్లు, టోకు, చిల్లర వ్యాపారులు నిర్ణయించిన ధరలను తప్పనిసరిగా పాటించాలని జేసీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకునేందుకు పౌర సరఫరాలు, న్యాయ కొలతల శాఖ, వాణిజ్య పన్నులు, నగరపాలక సంస్థ, ఆహార భద్రత, కార్మిక, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. కర్నూలు నగరంలో అదనంగా 2 నుంచి 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మార్కెట్లు, వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లాలోని ప్రతి డివిజన్ పరిధిలోనూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సరుకుల ధరలు, నిల్వలు, విక్రయాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత, అధిక ధరల విక్రయాలు గుర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## రైతు బజార్లలో కిలో రూ.50కే బియ్యం

ప్రజలకు తక్కువ ధరకు నాణ్యమైన బియ్యం అందించేందుకు రైతు బజార్లలో ప్రత్యేక విక్రయ కౌంటర్లను ఏర్పాటు చేయాలని జేసీ ఆదేశించారు. రైస్ మిల్లర్లు తమ కోటా నిల్వల నుంచి కనీసం 10 శాతం బియ్యాన్ని రైతు బజార్ కౌంటర్లకు మళ్లించాలని సూచించారు. ఆధార్ కార్డు చూపించి ప్రతి కుటుంబం గరిష్టంగా 25 కిలోల వరకు కిలో రూ.50 చొప్పున బియ్యం కొనుగోలు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. గతంలో ఉన్న 10 కిలోల పరిమితిని 25 కిలోలకు పెంచినట్లు వెల్లడించారు. కౌంటర్లలో తగినంత బియ్యం నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని జేసీ సూచించారు. అలాగే కర్నూలు బ్రాండ్ సన్‌ఫ్లవర్ ఆయిల్, కర్నూలు బ్రాండ్ వేరుశనగ నూనె, లయన్ బ్రాండ్ వేరుశనగ నూనె లీటర్ రూ.173 చొప్పున నాలుగు రైతు బజార్లలో అందుబాటులో ఉన్నాయని జేసీ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్, జిల్లా వాణిజ్య మండలి అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మార్కెటింగ్ సహాయ సంచాలకుడు నారాయణమూర్తి, న్యాయ కొలతల శాఖ అధికారి శ్రీరాములు, సహాయ పౌర సరఫరాల అధికారులు, ఉప తహసీల్దార్లు, ఎస్టేట్ అధికారులు, టోకు కిరాణా వ్యాపారుల సంఘం, చిల్లర వ్యాపారుల సంఘం ప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు నగరంలో 4,79,861 మంది ఓటర్లు

### వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రదర్శన

### 2026 జనవరి 1 అర్హత తేదీగా జాబితా సిద్ధం



కర్నూలు, సెప్టెంబర్ 22: (మహి న్యూస్): కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 4,79,861 మంది ఓటర్లు ఉన్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు వెల్లడించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల నేపథ్యంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాను మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రదర్శించారు.

## 68 వార్డుల్లో ఓటర్ల వివరాలు



2026 జనవరి 1వ తేదీని అర్హత తేదీగా తీసుకుని ఓటర్ల జాబితాను రూపొందించినట్లు కమిషనర్ తెలిపారు. గతంలో కర్నూలు నగరపాలక సంస్థలో 52 వార్డులు ఉండగా, ఇటీవల వాటిని 68 వార్డులుగా పునర్విభజించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం నగరంలో 2,32,508 మంది పురుషులు, 2,47,295 మంది మహిళలు, 58 మంది ఇతరులు కలిపి మొత్తం 4,79,861 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఓటర్లు వార్డుల వారీగా ప్రదర్శించిన జాబితాలో తమ పేర్లు, వివరాలను పరిశీలించుకోవాలని కమిషనర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ షబ్బం శాస్త్రీ, ఏసీపీ నాగరాజు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

### అకడమిక్ ప్రగతిపై నిరంతర పర్యవేక్షణతో మెరుగైన ఫలితాలు సాధించాలి

### ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదు: కలెక్టర్ రాజకుమారి గణియా




నంద్యాల, సెప్టెంబర్ 22: (మహి న్యూస్): నంద్యాల జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా విద్యాశాఖ అధికారులను, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఆదేశించారు. నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం సమీపంలోని మానవ వనరుల కేంద్రంలో మంగళవారం మండల విద్యాశాఖ అధికారులు-1, 2 కోసం నిర్వహించిన జిల్లా స్థాయి ఒకరోజు అవగాహన కార్యక్రమంలో విద్యాశాఖ అకడమిక్ ప్రగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

## గైర్హాజరు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల హాజరును పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలకు క్రమం తప్పకుండా హాజరు కాని విద్యార్థులను గుర్తించి వారి కుటుంబ పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థులు పాఠశాలకు దూరం కావడానికి గల కారణాలను గుర్తించి, తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుంటూ వారిని తిరిగి పాఠశాలలకు తీసుకురావాలని తెలిపారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ "ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదు" అనే లక్ష్యంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

## అభ్యసన సామర్థ్యాల పెంపుపై దృష్టి



అకడమిక్ ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచేలా ఉపాధ్యాయులు వినూత్న బోధనా పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. మండల విద్యాశాఖ అధికారులు పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి విద్యార్థుల హాజరు, అభ్యసన స్థాయిలు, విద్యా ఫలితాలను సమీక్షించాలని ఆదేశించారు. అవసరమైన చోట ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి నంద్యాల జిల్లాను విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, అకడమిక్ ఫలితాల్లో మరింత ముందంజలో నిలిపేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

### ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహణకు ప్రత్యేక చర్యలు

### ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించిన మంత్రి టి.జి. భరత్

కర్నూలు, సెప్టెంబర్ 22: (మహి న్యూస్): కర్నూలు నగరంలో గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు నగరపాలక సంస్థ



అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం అభినందనీయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్ అన్నారు. మంగళవారం రాంబొట్ల దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి మంత్రి టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నీటి కొరత ఉన్నప్పటికీ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా



అధికారులు ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేశారని తెలిపారు. కాలువ ఎగువ, దిగువ ప్రాంతాలను పరిశీలించి నిమజ్జనానికి అనుకూలంగా నీటిని నిల్వ చేసేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కొండారెడ్డి బురుజు సమీపంలో కూడా నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజల విశ్వాసాలు, సంప్రదాయాలు, మనోభావాలకు అనుగుణంగా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నామని మంత్రి పేర్కొన్నారు. భక్తులు, ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. గణనాథుడి కృపతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, కాలువలు జలకళతో నిండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అందరి సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.



## చెడును అధిగమించి మంచిని ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, పరస్పర సహకారంతో పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మనలోని చెడు లక్షణాలను అధిగమించి మంచి ఆలోచనలు, మంచి పనులను ప్రోత్సహిస్తూ సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నిమజ్జన సమయంలో భక్తిభావంతో వ్యవహరిస్తూ అధికారులకు సహకరించాలని సూచించారు.

## భక్తిశ్రద్ధలతో నిమజ్జనాన్ని విజయవంతం చేయాలి

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ ఏ శుభకార్యాన్ని ప్రారంభించినా తొలుత విఘ్నేశ్వరుడిని పూజించడం మన సంప్రదాయమన్నారు. రాంబొట్ల దేవాలయం వద్ద దాదాపు 40 ఏళ్లుగా గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నామని, ప్రజలందరూ ఐకమత్యంతో ప్రశాంత వాతావరణంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు పట్టణ అభివృద్ధికి రూ.246 కోట్లతో పనులు

### అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

### కర్నూలును ఆధునిక మౌలిక వసతులతో సుందర నగరంగా తీర్చిదిద్దాలి

కర్నూలు, సెప్టెంబర్ 22: (మహి న్యూస్): కర్నూలు నగర అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్ సూచించారు. కర్నూలు నగరంలోని



మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో హైబ్రిడ్ యాన్యుటీ విధానం కింద కర్నూలు నగరపాలక సంస్థతో పాటు గూడూరు, ఆదోని, ఎమ్మిగనూరు ప్రాంతాల్లో రూ.246 కోట్లతో చేపట్టనున్న పార్కులు, వీధి దీపాలు, సెంట్రల్ మీడియన్లు, రోడ్లు తదితర అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. వీడియో సమావేశం ద్వారా జరిగిన కార్యక్రమాన్ని మంత్రి టి.జి. భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత తదితరులు వీక్షించారు.

## ముందస్తు ప్రణాళికతో సమస్యలకు పరిష్కారం

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి పనులను ముందుగానే సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటే చివరి నిమిషంలో ఎదురయ్యే సమస్యలను నివారించవచ్చన్నారు. ముఖ్యంగా నీటి ఎద్దడి వంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో




చర్యలు చేపట్టాలని సూచించారు. విశాఖపట్నం నగరపాలక సంస్థలో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి కర్నూలులోనూ అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కర్నూలు నగరాన్ని ఆధునిక నదుపాయాలతో అభివృద్ధి చేసి స్మార్ట్ సిటీ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజలు, సచివాలయాల నుంచి వచ్చే సమస్యలు, ఫిర్యాదులను అధికారులు సహనంతో స్వీకరించి పరిష్కరించాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే నగర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.






## కర్నూలు కార్పొరేషన్‌కు రూ.153 కోట్లు

కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కర్నూలును ఆధునిక మౌలిక వసతులతో సుందర నగరంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులందరిపైనా ఉందన్నారు. కర్నూలు నగరపాలక సంస్థతో పాటు గూడూరు, ఆదోని, ఎమ్మిగనూరు ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి మొత్తం రూ.246 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఇందులో కర్నూలు నగరపాలక సంస్థకు రూ.153 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు ప్రమాదాలకు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.




## పట్టణ సుందరీకరణకు ప్రాధాన్యం

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ జిల్లాలోని నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి హైబ్రిడ్ యాన్యుటీ విధానం కింద రూ.246 కోట్ల విలువైన పనులు మంజూరైనట్లు తెలిపారు. పట్టణాల్లో ఇంటింటి చెత్త సేకరణతో పాటు రోడ్లు, వీధి దీపాలు, పార్కులు, సెంట్రల్ మీడియన్ల అభివృద్ధికి ఇప్పటికే పలు నిధులతో చర్యలు చేపడుతున్నప్పటికీ మరికొన్ని మౌలిక వసతుల లోటుపాట్లు ఉన్నాయని తెలిపారు. తాజాగా మంజూరైన నిధులతో పార్కులు, సెంట్రల్ మీడియన్లు, రోడ్లు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు పట్టణ సుందరీకరణకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ వివరించారు.

## తాగునీటి వసతులకు రూ.192 కోట్లు

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పాణ్యం నియోజకవర్గ పరిధి గతంలో 16 వార్డులుగా ఉండగా ప్రస్తుతం 22 వార్డులకు విస్తరించిందని తెలిపారు. కర్నూలు నగరపాలక సంస్థ అభివృద్ధి పనులకు కేటాయించిన రూ.153 కోట్లలో రూ.116 కోట్లను సంబంధిత వార్డుల్లోని అభివృద్ధి పనులకు కేటాయించడం సంతోషకరమన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్ 2.0 పథకం కింద రూ.137.50 కోట్లతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. నీటి నిల్వ కోసం అదనంగా రూ.54 కోట్లతో ఈఎల్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నట్లు, మొత్తంగా రూ.192 కోట్లతో తాగునీటి వసతులను మెరుగుపరచనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ ఓబులేసు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, అదనపు నగరపాలక కమిషనర్ కృష్ణ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీ నియంత్రణలో లక్ష్యాల సాధనకు పటిష్ట చర్యలు

### హెచ్ఐవీ ఉన్నవారిని ముందస్తుగా గుర్తించి చికిత్సకు అనుసంధానం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు, సెప్టెంబర్ 22: (మహి న్యూస్): జిల్లాలో హెచ్ఐవీ నియంత్రణకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎయిడ్స్ నియంత్రణ అంశంపై వైద్య అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవీ ఉన్న వ్యక్తులను ముందస్తుగా గుర్తించి వారికి అవసరమైన పరీక్షలు, చికిత్స, కౌన్సెలింగ్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.




## హైరిస్క్ గ్రూపులపై ప్రత్యేక దృష్టి

హెచ్ఐవీ వ్యాప్తి ప్రమాదం ఎక్కువగా ఉన్న వర్గాలను గుర్తించి విస్తృతంగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మొబైల్ సమగ్ర కౌన్సెలింగ్, పరీక్షా కేంద్రాల వాహనాల ద్వారా కీలక ప్రాంతాల్లో పరీక్షల సంఖ్యను పెంచాలని సూచించారు. చికిత్సకు దూరమైన కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి నెలా ఫోన్ ద్వారా వారిని సంప్రదించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు అవసరమైన కౌన్సెలింగ్ అందించి తిరిగి క్రమం తప్పకుండా చికిత్స పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారు క్రమం తప్పకుండా సీడీ4, వైరల్ లోడ్ పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని, మందులను నిరంతరాయంగా వినియోగించేలా కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు. చికిత్సను సక్రమంగా కొనసాగిస్తున్నారా లేదా అనే అంశాన్ని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

## కుటుంబ సభ్యులకు పరీక్షలు, కౌన్సెలింగ్



కేర్ అండ్ సపోర్ట్ కేంద్రాల ద్వారా రోగుల చిరునామాల ధ్రువీకరణ, చికిత్సకు దూరమైన వారిని గుర్తించడం, తిరిగి వైద్య సేవల పరిధిలోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో గుర్తిస్తున్న హెచ్ఐవీ కేసుల వివరాలను గత ఏడాది గణాంకాలతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రస్థాయి గణాంకాలతో పోల్చి విశ్లేషణాత్మకంగా సమర్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు. హెచ్ఐవీకి సంబంధించి ప్రమాదానికి లోనయ్యే వర్గాల్లోని జీవిత భాగస్వాములు, పిల్లలు, తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు, సంబంధిత ప్రాథమిక పరిచయ వ్యక్తులను గుర్తించి అవసరమైన పరీక్షలు, కౌన్సెలింగ్, వైద్య సేవలు అందించాలని తెలిపారు. కొత్తగా గుర్తించిన హెచ్ఐవీ పాజిటివ్ వ్యక్తులను వీలైనంత త్వరగా యాంటీరెట్రోవైరల్ థెరపీ (ఏఆర్‌టీ) చికిత్సకు అనుసంధానం చేయాలని ఆదేశించారు. హెచ్ఐవీపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తూ వ్యాధి నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ కామేశ్వర ప్రసాద్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టీబీ అధికారి డాక్టర్ భాస్కర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ కార్యక్రమ నిర్వాహకుడు అలీ హైదర్, ఏఆర్‌టీ వైద్యాధికారి డాక్టర్ అభిగేయల్ తదితరులు పాల్గొన్నారు.

RNI : APTEL/25/A0108
మహి న్యూస్
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక
వై ఎస్ ఆర్ కడప జిల్లా
బుధవారం - 23 - సెప్టెంబర్ - 2026

## ఉపాధ్యాయులను రాజకీయాల్లోకి లాగడం దారుణం : సుధాకర్



రాయచోటి, మహిన్యూస్, సెప్టెంబర్ 22 : ఉపాధ్యాయులను రాజకీయాల్లోకి లాగడం దారుణం అని రాయచోటి రూరల్ మండల అధ్యక్షులు గండికోట సుధాకర్ అన్నారు. రాయచోటిలోని టీడీపీ కార్యాలయంలో సుధాకర్ మాట్లాడుత డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై వస్తున్న ఆరోపణలకు ఉపాధ్యాయులే వివిధ ప్రాంతాల్లో స్పందించారని తెలిపారు. కర్నూలు కొండారెడ్డి బురుజు, విజయవాడలో అంబేద్కర్ విగ్రహం, విశాఖ సముద్ర తీరం వద్ద తమ ఉద్యోగాలు తమ కష్టార్జితం అని ఉపాధ్యాయులు స్పష్టం చేశారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదం వల్ల గంజాయి, డ్రగ్స్ మత్తులో బరితెగించిన అల్లరి మూకలు దాడులకు తెగబడుతుంటే, టీచర్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారని తెలిపారు. అలాంటి ఉపాధ్యాయులను సైతం గత ప్రభుత్వం కరోనా సమయంలో బ్రాందీ షాపుల వద్ద నిలబెట్టిన ఘనత కూడా వారికే దక్కుతుందన్నారు. ప్రతి నిజాన్ని అబద్ధం అని చెప్పి, అబద్ధాన్ని నిజం చేయాలని చూస్తున్న వైసీపీకి యావత్ రాష్ట్ర ఉపాధ్యాయులందరూ బుద్ధి చెప్పే రోజు దగ్గరపడిందని హెచ్చరించారు. తమ గౌరవానికి భంగం కలిగించ వద్దంటూ ఉపాధ్యాయులు సమావేశాలు, నిరసనలు చేపట్టాల్సి రావడం మన రాష్ట్ర దౌర్భాగ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కోటకొండ రవి శంకర్ పాల్గొన్నారు.

## జమ్మలమడుగులో మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం



కడప జిల్లా/జమ్మలమడుగు, మహి న్యూస్ సెప్టెంబర్ 22: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగంగా రోడ్లు, డివైడర్లు, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎర్రగుంట్ల, జమ్మలమడుగు మున్సిపాలిటీలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను జమ్మలమడుగు మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. కార్యక్రమానికి జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి మీడియా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.38 కోట్లు

### రోడ్లు, డివైడర్లు, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత



కడప జిల్లా/జమ్మలమడుగు, సెప్టెంబర్ 22, (మహి న్యూస్) మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని జమ్మలమడుగు ఎమ్మెల్యే



ఆదినారాయణరెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి తెలిపారు. జమ్మలమడుగు మున్సిపల్ కార్యాలయంలో హ్యామ్ పథకంలో భాగంగా జమ్మలమడుగు మున్సిపాలిటీకి రూ.22 కోట్లు, ఎర్రగుంట్ల మున్సిపాలిటీకి రూ.16 కోట్లతో



చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భూపేష్ సుబ్బరామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు. మున్సిపాలిటీల్లో ప్రధానంగా రోడ్లు, డివైడర్లు, వీధి దీపాలు, పార్కులు తదితర మౌలిక వసతులను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడు జగన్ అభివృద్ధి పనులను అడ్డుకుంటూ అభివృద్ధికి ఆటంకంగా మారారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి లడ్డూకు రూ.1.01 లక్షల ధర

### పావని సర్కిల్‌లో వేలం పాటలో దక్కించుకున్న రేవనూరి రాజకుమార్



గాలివీడు: సెప్టెంబర్22(మహి న్యూస్): గాలివీడు పావని సర్కిల్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డూ ప్రసాదానికి వేలం పాటలో భారీ ధర పలికింది. భక్తుల సమక్షంలో నిర్వహించిన వేలం పాటలో రేవనూరి రాజకుమార్ రూ.1,01,000లకు లడ్డూను దక్కించుకున్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పావని సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద లడ్డూ వేలం పాటను ఉత్సాహంగా నిర్వహించారు. భక్తులు, స్థానికులు వేలం పాటలో పాల్గొనగా రేవనూరి రాజకుమార్ అత్యధికంగా రూ.1.01 లక్షలు పాట పాడి లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రేవనూరి రాజకుమార్‌ను అభినందించారు. వినాయకుడి ఆశీస్సులతో కుటుంబ సభ్యులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని పలువురు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఉద్యోగి సస్పెన్షన్‌పై జిల్లా కోర్టు ఉత్తర్వులు



కడప, సెప్టెంబర్ 22 (మహి న్యూస్): రాయచోటి ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టులో ఫీల్డ్ అసిస్టెంట్‌గా డిప్యుటేషన్‌పై పనిచేస్తూ, సిద్దవటం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో విధులు నిర్వహిస్తున్న ఎన్. మున్నాజి రావును సస్పెండ్ చేస్తూ కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి, క్రమశిక్షణాధికారి జి. రామ గోపాల్ సెప్టెంబర్ 21న ఉత్తర్వులు జారీ చేశారు. సంబంధిత క్రిమినల్ కేసుల నేపథ్యంలో సెప్టెంబర్ 11న ఆయనను అరెస్ట్ చేసి న్యాయ కస్టడీకి తరలించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అనంతరం సెప్టెంబర్ 18న బెయిల్‌పై విడుదలైనట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనలు, 1991లోని రూల్ 8(2)(ఎ) ప్రకారం సెప్టెంబర్ 11 నుంచి అమల్లోకి వచ్చే విధంగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్ కాలంలో నిబంధనల ప్రకారం జీవన భృతి పొందేందుకు ఆయన అర్హులని పేర్కొన్నారు. అదేవిధంగా, సిద్దవటం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) సంబంధిత వివరాలు, ఆధారాలతో కూడిన సమగ్ర నివేదికను 15 రోజుల్లో సమర్పించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశించారు.

## నూతన జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఆర్‌అండ్‌బీ సూపరింటెండింగ్ ఇంజనీర్



కడప, సెప్టెంబర్ 22 (మహి న్యూస్): కడప జిల్లాకు నూతనంగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన జిల్లా ప్రధాన మరియు సెషన్స్ న్యాయమూర్తి జి. రామ గోపాల్ను రహదారులు, భవనాల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. చంద్రశేఖర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా ప్రధాన న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుష్ప మొక్కను అందజేసి స్వాగతం పలికారు. జిల్లాలో న్యాయశాఖకు సంబంధించిన భవనాలు, మౌలిక వసతులు తదితర అంశాలపై ఇరువురు పరస్పరం చర్చించారు.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..!

### జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు



కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 22: జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులి పురుగుల నివారణ మాత్రలు అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి




మల్లికార్జునుడు ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా స్థాయి కార్యాచరణ బృందం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులి పురుగుల నివారణ మందు అందించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1 నుంచి 2 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు 200 మిల్లీగ్రాముల ఆల్బెండజోల్, 3 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు 400 మిల్లీగ్రాముల ఆల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్న భోజనం అనంతరం మింగించాలని సూచించారు. పాఠశాలలకు వెళ్లని పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో మాత్రలు అందించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 25న, అలాగే మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లలకు అక్టోబర్ 5న నులి పురుగుల నివారణ మందు అందించే కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. నులి పురుగుల నివారణతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. గోర్లు క్రమం తప్పకుండా కత్తిరించుకోవడం, భోజనానికి ముందు, మల విసర్జన అనంతరం చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, కాళ్లకు చెప్పులు ధరించడం, బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయకుండా మరుగుదొడ్లను వినియోగించడం వంటి అంశాలపై ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు సమన్వయంతో పనిచేయాలని అధికారులు కోరారు. కార్యక్రమం ప్రాముఖ్యతను తెలియజేస్తూ గోడపత్రాలను కూడా విడుదల చేశారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్, జెడ్పీ సీఈఓ, జాయింట్ డైరెక్టర్ (సాంఘిక సంక్షేమం), జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్య సూపరింటెండెంట్, డీసీహెచ్ఎస్, డా. జె. ప్రవీణ్ కుమార్, డీఐఓ, డా. ఎస్. అరీఫుల్లా, పీవో ఆర్‌బీఎస్‌కే/ఎన్‌సీడీ డా. ఎం. తాహా, డీపీఎంఓ ఎన్‌హెచ్ఎం డి. భారతి, జిల్లా మాస్ మీడియా విస్తరణ అధికారి ఎన్. నవీన్ కుమార్, కార్యక్రమ నిర్వాహకుడు ఆర్‌బీఎస్‌కే ఎం. రామమూర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో ఉద్యాన పంటలను ప్రోత్సహించేలా అన్నీ చర్యలు తీసుకుంటున్నాం...

### - జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి. వెలిదండ్ల గ్రామంలో అవకాడో పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 22: పులివెందుల నియోజక వర్గం, లింగాల మండలం, వెలిదండ్ల గ్రామంలో రైతు కర్నా వరదారెడ్డి సాగు చేస్తున్న అవకాడో పంటను మంగళవారం జిల్లా



కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా అవకాడో తోటను సందర్శించిన కలెక్టర్, పంట సాగు విధానం, పెట్టుబడి వ్యయం, దిగుబడి, మార్కెట్ ధరలు, రైతుకు లభిస్తున్న ఆదాయం తదితర వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. అవకాడో వంటి అధిక పోషక విలువ కలిగిన ఉద్యాన పంటల



సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. పంట ఎంపిక నుంచి సాగు, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణ, కోత అనంతర నిర్వహణ, మార్కెటింగ్ వరకు రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలను ఉద్యానశాఖ అధికారులు అందించాలని ఆదేశించారు. అలాగే అవకాడో సాగుకు అనుకూలమైన భూములు, నీటి వనరులు ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆసక్తి ఉన్న రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేసే విధానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో అవకాడో సాగును విస్తరించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉద్యాన పంటల ప్రోత్సాహకాలు, రాయితీలు మరియు ఇతర పథకాలపై రైతులకు పూర్తి సమాచారం అందించి, అర్హులైన రైతులు వాటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెలిదండ్ల గ్రామంలో అవకాడో సాగు చేస్తున్న రైతు అనుభవాలను ఇతర రైతులకు కూడా తెలియజేసి,



జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని మెరుగుపరిచే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పంటకు మార్కెటింగ్ సదుపాయాలు, గిట్టుబాటు ధరలు లభించేలా రైతులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని, పంట ఉత్పత్తిని నాణ్యతా ప్రమాణాలతో మార్కెట్‌కు తీసుకెళ్లే విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుబ్రమన్యేశ్వర రావు, ఉద్యాన శాఖాధికారి హరి ప్రసాద్, డ్వామా పిడి ఆదిశేషారెడ్డి, ఎపిఎంఐపి పిడి రమణ, మాజీ శాసన మండలి సభ్యులు రవీంద్ర నాద్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల అభివృద్ధికి రూ.20 కోట్లతో పనులు

### మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత: కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప జిల్లా/పులివెందుల, సెప్టెంబర్ 22 (మహి న్యూస్): పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 121 పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో రూ.11,360 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి మంగళవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా పులివెందుల పురపాలక సంఘ పరిధిలో రూ.20 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు స్థానిక పురపాలక సంఘ కార్యాలయ వేదికగా కలెక్టర్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టణాల్లో తాగునీరు, మురుగునీటి కాలువలు, రహదారులు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి నిధులను వినియోగించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 9 పురపాలక సంఘాల పరిధిలో గత ఆరు నెలల్లో సుమారు రూ.1,500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు.




పులివెందుల పురపాలక సంఘ పరిధిలో మరో రూ.40 కోట్ల పట్టణ అభివృద్ధి నిధులతో పాటు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.11.90 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పనులను రానున్న ఆరు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

**రూ.480 కోట్ల తాగునీటి పథకం**

పులివెందుల ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో లింగాల మండలం పార్నపల్లి వద్ద రూ.480 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పులివెందుల తాగునీటి సరఫరా పథకం పనులు దాదాపు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఈ నెలాఖరులోగా పథకాన్ని ప్రారంభించేందుకు చర్యలు



తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా 299 గ్రామాలతో పాటు పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని ప్రజలకు తాగునీటి అవసరాలు తీరనున్నాయని వివరించారు. తాగునీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పురపాలక శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి చిన్నయ్య, పురపాలక కమిషనర్ తనూజ, మాజీ శాసన మండలి సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రూ.480 కోట్లతో పులివెందుల తాగునీటి పథకం

### పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప/పులివెందుల సెప్టెంబర్ 22 (మహి న్యూస్): పులివెందుల ప్రాంత ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో రూ.480 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న పులివెందుల తాగునీటి సరఫరా పథకం పనులను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మంగళవారం పరిశీలించారు. లింగాల మండలం పార్నపల్లి గ్రామం వద్ద జరుగుతున్న పథకం నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్.. త్వరలో పథకాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.





పథకంలో చేపడుతున్న వివిధ పనులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఇంకా పూర్తి చేయాల్సిన పనులపై అధికారులతో సమీక్షించారు. పులివెందుల ప్రాంత ప్రజలకు నిరంతరాయంగా, సురక్షితమైన తాగునీటిని అందించేందుకు అవసరమైన అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, డీపీఓ రామచంద్ర, డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి, మాజీ శాసన మండలి సభ్యుడు రవీంద్రనాథ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.



## స్మార్ట్ కిచెన్లతో మధ్యాహ్న భోజన పథకంలో నూతన అధ్యాయం..

### - జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.



కడప జిల్లా /పులివెందుల, మహి న్యూస్ సెప్టెంబర్, 22 : ప్రతి విద్యార్థికి నాణ్యమైన, పరిశుభ్రమైన, వేడివేడి భోజనం అందించడమే లక్ష్యంగా.. గతంలో వంట ఏజెన్సీల నిర్వహణలో ఎదురైన లోపాలను అధిగమిస్తూ.. జిల్లాలో అమలు చేస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ వ్యవస్థ మధ్యాహ్న భోజన పథకంలో గుణాత్మక మార్పుకు నాంది పలుకుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. మంగళవారంవారం పులివెందుల మున్సిపల్ పాఠశాలలో నూతనంగా అమలులోకి తీసుకువచ్చిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ వ్యవస్థ నిర్వహణ, అమలు తీరును జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అత్యాధునిక సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్





వ్యవస్థను అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో మధ్యాహ్న భోజన పథకం చిన్నచిన్న వంట ఏజెన్సీల నిర్వహణలో ఉండడంతో పరిశుభ్రత, ఆహార నాణ్యత, పరిమాణం, సమయానికి సరఫరా వంటి అంశాల్లో కొన్ని సమస్యలు ఎదురయ్యేవని అన్నారు. ఆ పరిస్థితులకు పూర్తిగా స్వస్తి పలికేలా జిల్లాలో వినూత్నంగా సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ విధానాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట విద్యా శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPA DIST, A.P PRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108.APTEL/26/A5325.APTEL/26/A3560.APTEL/26/A7631.APTEL/26/A7632 Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com